# FORMATIVE ASSESSMENT - I (T.S) 7A

## CCE MODEL

**సిలబస్**
1. చదువు,
2. నాయనమ్మ,
3. శతక సుధ
అద్భుతమైన సెలవులు (ఉపవాచకం)

**తెలుగు** **తరగతి : 7**

సమయం : 45 నిమిషాలు | మార్కులు : 20

| | పుస్తక సమీక్ష | ప్రాజెక్టు పని | నోటు పుస్తకం నిర్వహణా విధానం | ప్రాతపరీక్ష | మొత్తం |
|---|---|---|---|---|---|
| కేటాయించిన మార్కులు | 10 | 10 | 10 | 20 | 50 |
| వచ్చిన మార్కులు | | | | | |

**I. ధారాళంగా చదవడం అర్థం చేసుకొని ప్రతిస్పందించడం:** **4 X 1 = 4 మా.**

అ) క్రింది గద్యభాగం చదివి, ప్రశ్నలకు జవాబులు రాయండి.

మూడోరోజున నాటక ప్రదర్శనకు రిహార్సల్స్ మొదలయినవి. స్కూల్లో నాటకాలు వేయటంలో మంచి అనుభవమున్న నితిన్ నాటకానికి దర్శకత్వం వహించాడు. ప్రదర్శనకు వారం రోజులు ఎట్లా గడిచిపోయాయో వాళ్ళకే తెలియలేదు. ప్రతిరోజూ కనీసం మూడుగంటలు రిహార్సల్స్ చేసేవాళ్ళు. తక్కిన రోజంతా స్టేజి ఎట్లా ఉండాలి, దుస్తులెట్లా ఉండాలి, ఇరుగుపొరుగువాళ్ళనెట్లా ఆహ్వానించాలి ఇట్లాంటి విషయాలను గురించిన చర్చలే. చివరికి ప్రదర్శన రోజు రానే వచ్చింది. అంతకు ముందురోజే వృద్ధాశ్రమం నిర్వహించే మేనేజరు దగ్గరి నుంచి అనుమతి తీసుకొనేటందుకు పోయారు. ఆయన ఎంతో ఆనందంగా అంగీకరించాడు. అక్కడి వృద్ధులకు ఆశ్చర్యం కలిగేలా ఒక్కరోజు ముందు మాత్రమే వాళ్ళకోసం తాము వేస్తున్న నాటకాన్ని గురించి చెప్పారు. ప్రదర్శన రోజున పొద్దుటి నుంచే పిల్లలు తమకోసం వేస్తున్న నాటకం కోసం ఆ ఆశ్రమంలోని వాళ్ళంతా ఎంతో ఉత్కంఠతో ఎదురు చూస్తున్నారు.

ప్రశ్నలు :

1. నాటకం ఎవరి దర్శకత్వంలో జరిగింది?
2. ఎవరి దగ్గరి నుంచి అనుమతి తీసుకొనేటందుకు పోయారు?
3. పిల్లలు అధికంగా దేన్ని గురించి చర్చించేవారు?
4. వృద్ధులకు నాటక ప్రదర్శన గురించి ఎప్పుడు చెప్పారు?

ఆ) క్రింది పద్యానికి భావం రాయండి. **1 X 4 = 4మా.**

5. పరులకు సోదరులకు భూ
వరులకుఁ గొనరాదు సర్వవశ్యము గాదె
వ్వరికిచ్చినఁ గోటి గుణో
త్తర వృద్ధి భజించు విద్యతన ధనమెపుడున్.

SRPUBLICATIONS